# TELUGU

***(Maximum Marks : 80)***

***(Time allowed : Three hours)***

*(Candidates are allowed additional 15 minutes for only reading the paper. They must NOT start writing during this time.)*

---

*Answer questions 1, 2 and 3 in Section A and **four** other questions from Section B, on **at least three** of the prescribed textbooks.*

*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

---

## SECTION – A

## LANGUAGE – 40 Marks

**Question 1**

Write a composition in approximately **400** words in **Telugu** on any **ONE** of the topics given below :— [15]

ఈ క్రింది వానిలో ఏదేని ఒక అంశముపై సుమారు 400 మాటలతో వ్యాస రచన చేయుము :—

(i) "ఎక్కడ స్త్రీలు పూజింపబడుతారో అక్కడదేవతలు నివసిస్తారు" అని పురాతన కాలం నుంచీ స్త్రీకి ఎంతో గౌరవం ఇస్తూ వచ్చారు. ప్రస్తుత కాలంలో పై అభిప్రాయం వెలిబుచ్చడం ఎంత వరకు సమంజసమో వివరిస్తూ ఒక చక్కటి వ్యాసము వ్రాయుము.

(ii) సామాజిక మాధ్యమాలు ఎంత ఉపయోగమో, అంత నష్టాన్ని కలుగచేస్తున్నాయి. దీనిని ఆధారంగా తీసుకొని చర్చించుము.

(iii) ఇప్పటికీ నీవు మరిచిపోలేని ఒక సంఘటనను వివరిస్తూ ఆ విశేషములతో కూడిన వృత్తాంతము వ్రాయుము.

(iv) కుటీర పరిశ్రమలంటే ఏమిటో తెలిపి (Small Scale Industries) నిరుద్యోగ సమస్యను నిర్మూలించడంలో భాగంగా వాటి స్థాపన విస్తరణల గురించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరిస్తూ వ్యాసము వ్రాయుము.

---

(v) 'అతి స్వేచ్ఛ అనర్థాలకు మూలం' - దీనిని సమర్థిస్తూనో లేదా వ్యతిరేకిస్తూనో నీ అభిప్రాయములను తెలియజేస్తూ వ్యాసము వ్రాయుము.

(vi) ఈ దిగువ ఇచ్చిన వాటిలో ఏదైనా ఒక దానిని గూర్చి సొంతంగా కథను వ్రాయుము.

(a) మెరిసేదంతా బంగారం కాదు.

(b) జరిగిన విషయాలు తలచుకొని నేను ఎన్నో రోజులు నిద్రకు దూరమయ్యాను- అన్న మాటలతో అంతమగు ఒక కథ

**Question 2**

Read the passage given below carefully and answer in **Telugu** the questions that follow, using your own words :—

**ఈ క్రింది వచనమును జాగ్రత్తగా చదివి దానిని అనుసరించి ఇచ్చిన ప్రశ్నలకు నీ సొంత మాటలలో సమాధానములు వ్రాయుము :—**

"పరమాత్ముని సృష్టిలో అనంతమైనది అద్భుతమైనది అత్యంత శక్తివంత మైనది ప్రకృతి ఒక్కటే. ఇది పంచభూతాలతో మిళితమై ఉంటుంది. సకల జీవరాశుల్ని ఆహ్లాద పరుస్తూ వాటి మనుగడకు ఆధారభూత మవుతుంది. ఈ ప్రకృతిని గురించి వివరిస్తూ గీతాచార్యుడు తన 'భగవద్గీత' లో "ప్రకృతి తల్లి వంటిది. నేను తండ్రి వంటి వాడను" అని పలికాడు కదా! ఇటువంటి వైశిష్ట్యం కలిగిన ప్రకృతి ప్రశాంతంగా మానవునికి అనుకూలంగా ఉన్నంత వరకు తనకు తిరుగులేదని విర్రవీగుతూ ఉంటారు. ఆ ప్రకృతే వికృతిగా మారిన వేళ సకల జీవరాశులకు ప్రాణనష్టం సకల సంపదలకు ధన నష్టం కలుగక మానదు. దానిని నిరోధించే శక్తి మానవునికి ఉందా! అంటే అనుమానమే.

ఈ ప్రకృతి వికృతి అవడమంటే ఉత్పాతాలు ఉద్భవించడమన్న మాట. వీటిని మన పెద్దలు మూడు విధాలుగా విభజించారు. వాటిలో మొదటిది దివ్యోత్పాతాలు అనగా సూర్యగ్రహణం, చంద్రగ్రహణం వంటివి. రెండవది అంతరిక్షోత్పాతాలు అంటే కారుమబ్బులు క్రమ్మి భయంకరంగా ఎడతెరిపి లేకుండా జడివానలు కురియుట, తోక చుక్కలు ఏర్పడుట, ఉల్కలు రాలి పడుట మొదలుగునవి. మూడవది భయోత్పాతాలు అంటే భూకంపాలు సంభవించుట, అగ్ని పర్వతాలు బ్రద్ధలగుట సముద్రాలలో కూడా అగ్ని పర్వతాలు బ్రద్ధలై లావా ప్రవహించుట, అంతేగాక 'సునామీ', ఉప్పెనలు సంభవించి నేలను ముంచెత్తుట, వరదలు ఉధృతంగా ప్రవహించి ముంపుకు గురిచేసి ప్రాణ నష్టాన్ని, ఆస్తినష్టాన్ని కలుగ జేయుట వంటివి.

ప్రకృతి ప్రకోపం వల్ల వచ్చే భీభత్సాలు అన్ని నెల ల్లోను వస్తున్నాయి. ముఖ్యంగా తుఫాను ఒకటి. శాస్త్రజ్ఞులు మాత్రం వీటిని అరికట్టలేక పోయినా వాటి రాకడను మాత్రం ఒకటి రెండు రోజుల ముందు తెలుసుకోగలుగుతున్నారు. అది కొంతలో కొంత నయం. దీని వల్ల కొంత జాగ్రత్త వహించడానికి సురక్షిత ప్రాంతాలకు తరలిపోవడానికి, సైక్లోన్లు రక్షక భవనాలలో తల దాచుకోవడానికి వీలవుతుంది. అలాగే వర్షాలు బాగా కురిసినపుడు నదులకు వరదలు వస్తాయి. చెరువు కట్టలు తెగి చుట్టు ప్రక్కల గ్రామాలు, పట్టణాలు నీటిలో మునిగి పోతాయి. పంటలు నాశనమవుతాయి. ఇళ్ళు కూలిపోతాయి. వరదల విషయంలో సైతం వర్షం రాకను గమనించి, నదులలో వరద మట్టాలు పరిశీలించి ముందు జాగ్రత్తగా ఎత్తు ప్రాంతాలకు తరలి పోవచ్చు.

ప్రకృతి వైపరీత్యాలలో అత్యంత ప్రమాదకరమైనది భూకంపం. ఇది ఎప్పుడు వస్తుందో తెలుసుకొని ముందుగా జాగ్రత్తలు తీసుకొనే శాస్త్రపరిజ్ఞానం ఇంకా అభివృద్ధి చెందవలసి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా భూకంపాల ప్రమాదం కనిపిస్తూనే ఉంది. భూమిలో వచ్చే ప్రకంపనాలే ఈ భూకంపాలకు కారణం. పర్వత ప్రాంతాలలో, నీరు నిలువ ఉండే పెద్ద పెద్ద ప్రాజెక్టులకు దగ్గరలో డ్యాములు ఉండే చోట ఇది వచ్చే అవకాశం ఎక్కువ. 1968లో భూకంపం వల్ల అలస్కా ఉపఖండమే 80 అడుగుల మేరకు సముద్రం లోకి నెట్టబడింది. పెరూలో, రష్యాలో వచ్చిన భూకంపాలు వేల మందిని పొట్టన పెట్టుకున్నాయి. జపాన్, చైనా దేశాలలో భూకంపాలు వస్తాయని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. జపాన్‌లో వలె భూకంపాలకు తట్టుకొనే కట్టడాలను మనము నిర్మించు కోవాలి. భూకంపాల రాక గూర్చి ముందుగా తెలిసికొనే సాధనాలు నేడు లేవు. కేవలం భూకంపం వచ్చిన తరువాత ఎంత తీవ్రతలో భూకంపం వచ్చిందో మాత్రం తెలుసుకొనే సాధనాలు ఉన్నాయి. వాటి వల్ల భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై ఎంత ఉన్నదో తెలుస్తుంది. ఈ భూకంపాల వల్ల ప్రపంచంలో వేలకొద్దీ జన నష్టం ఆస్తి నష్టం సంభవిస్తోంది. అలాగే అగ్ని పర్వతాల ప్రేలుళ్ళు కూడా ప్రకృతి వైపరీత్యాల క్రిందికే వస్తాయి. చలిగాలుల విజృంభణ, వేడి గాల్పుల తీవ్రత వంటి వాటి వల్ల కూడా ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారు.

ప్రకృతి వైపరీత్యాల బారిన పడకుండా ప్రభుత్వం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వం రేడియో, దూరదర్శన్‌ల ద్వారా చేసే హెచ్చరికలను పాటించి ప్రజలు జాగ్రత్త వహిస్తే మరణాల సంఖ్య, నష్టం పరిమితి తగ్గుతుంది. గోదావరి వంటి నదులకు వరదలు రాకుండా ఆనకట్టను కట్టాలి. ఎత్తి పోతల పథకాలు చేపట్టాలి. చెరువు కట్టలను పటిష్టం

చెయ్యాలి. వరద కట్టలను గట్టి చేసుకోవాలి. తుఫానులు వచ్చినపుడు సకాలంలో ప్రజలను హెచ్చరించి వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చాలి. ప్రజలు కూడా ప్రభుత్వంతో సహకరించి ఎత్తైన ప్రాంతాలకు సైక్లోన్ రక్షణ గృహాలకు వెళ్లాలి. ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన వారికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయాన్ని అందించాలి. చనిపోయిన వారి బంధువులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలి. సంపన్నులైన ప్రజలు కూడా ఆపదలో చిక్కుకొన్న వారికి ధనం, ఆహార పదార్థాలు, బట్టలు, పాత సామగ్రి మొదలగునవి ఇచ్చి వారిని ఆదుకోవాలి. భూకంపం వచ్చే ప్రాంతాలుగా గుర్తింపబడిన ప్రాంతాలలో తేలికపాటి ఇళ్ళు కట్టుకోవాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకొంటే ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాన్ని కొంత మేర తగ్గించు కోవచ్చును.''

ప్రశ్నలు :-

(i) ఉత్పాతాలు లేక ప్రకృతి వైపరీత్యాలు అనగా నేమి? వాటి లోని రకాల గురించి వివరింపుము. **[3]**

(ii) ప్రకృతి వైపరీత్యాలలో అత్యంత ప్రమాదకరమైనది ఏది? అది ఎలా ఎక్కడ ఏర్పడడానికి అవకాశం ఉంది? **[3]**

(iii) ఈ భూకంపాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా భారీగా జన నష్టం ఆస్తి నష్టం జరగడానికి గల కారణమేమి? **[3]**

(iv) 'తుఫాను' అనే ఉత్పాతాన్ని మనం ఏ విధంగా ఎదుర్కో గలుగుతున్నాము? **[3]**

(v) ప్రజలు ప్రకృతి వైపరీత్యాల బారిన పడకుండా ప్రభుత్వం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? **[3]**

## Question 3

(i) Correct the following sentences and rewrite :—
ఈ క్రింది వాక్యములను సరిచేసి వ్రాయుము : — **[5]**

(a) సువిషల సామ్రాజ్య పాలన గావించిన తొలి తెలుగు మహారాని రుద్రమ దేవి.

(b) విధ్య ఎవ్వరికిచ్చినా కోటి రెట్టు వృద్ధి చెందుతుంది.

(c) అమ్మ ముందు ఎవరెస్టు శికరమైనా తలవొంచి తీరుతుంది.

(d) శ్రమసక్తిలోనే ప్రపంచ సౌందర్యం దాగి వున్నది.

(e) బారత దేశం అనేక సంస్కృతీ సంప్రదాయాలకు నిళయం.

(ii) Use the folllowing idioms in sentences of your own to illustrate their meaning :— **[5]**

ఈ క్రింది జాతీయాలను నీ సొంత వాక్యాలలో ఉపయోగింపుము : —

(a) కయ్యానికి కాలు దువ్వు

(b) ఆడిందే ఆట పాడిందే పాట

(c) కన్ను మూసి తెరిచే లోపల

(d) పక్కలో బల్లెము

(e) ఇచ్చి పుచ్చుకొను

## SECTION – B

## PRESCRIBED TEXTBOOKS - 40 Marks

*Answer **four** questions from this Section on **at least three** of the prescribed textbooks.*

నీవు చదివిన ఏదేని మూడు పుస్తకాలలో కనీసము ఒక్కొక్క పుస్తకము నుండి ఒక్కో ప్రశ్నను తప్పనిసరిగా గ్రహించి మొత్తము నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

### GADYA MANDARAMU

### గద్యమందారం

**Question 4**

"నాన్నిగా నాన్నిగా" అని తీర్థంవంతా తిరగడం మొదలెట్టింది. బళ్ళ దగ్గరకొచ్చి చూస్తే రావయ్యకాపు బండీ వెళ్ళిపోయింది. మళ్ళీ తీర్థం లోకి వొచ్చింది. "మా నాన్నిగాడు కనబడ్డాడా" అనడుగుతూ ఎవళ్ళనడిగినా వాళ్ళు పట్టించుకోలేదు. అప్పటికి కంగారు పడ్డం మొదలెట్టిందవ్వ."

(i) కంగారు పడినది ఎవరు? ఆమె పేరేమిటి? ఆమె కంగారు పడడానికి గల కారణమేమి? **[1]**

(ii) తీర్థంలో అవ్వ తప్పిపోవడాన్ని గురించి నానిగాడేమి చెప్పాడు? **[2]**

(iii) పై పాఠ్యభాగ రచయిత ఎవరు? ఎప్పుడు ఎక్కడ జన్మించారు? ఆయిన బిరుదులేవి? **[2]**

(iv) పై పాఠ్యభాగ మాధారంగా అవ్వ వక్తిత్వాన్ని గురించి చర్చించండి. **[5]**

**Question 5**

పెద్దాపురం ప్రభువు ఎవరు? అతనిని కలవడానికి ఎవరు ఎటువంటి ప్రయత్నాలు చేసారు? చివరికి అతని ప్రయత్నం ఫలించిందా లేదా తెలపండి. పై పాఠ్య భాగ రచయిత ఎవరు? అతని రచనలేవి? **[10]**

**Question 6**

రాచకొండ విశ్వ నాథశాస్త్రిగారు, రచయితగా వారి కృషి తెలిపి కథా సందర్భం వ్రాయుము. నిగమ శర్మ స్వభావాన్ని విశ్లేషిస్తూ చీమతో అతని సంభాషణ తెలిపి చతుర్వేది వద్ద చీమ విద్యాభ్యాసం గురించి వివరింపుము **[10]**

## PADYA MANDARAMU

## పద్య మందారం

**Question 7**

"శరణం బని వచ్చిన భీ
కర శత్రువు నయిన బ్రీతిగావగ వలయుం
గరుణా పరుల తెఱంగిది
యిరవగ సరిగావు దీనికేధర్మంబుల్"

(i) పై మాటలు ఎవరు ఎవరితో చెప్తున్నారు? **[1]**

(ii) దుర్యోధనాదులను గంధర్వ వీరులు బంధించి తీసుకొని వెళుతున్నారన్న సైనికుల మాటలు విని భీమసేనుడేమన్నాడు? **[2]**

(iii) దానికి ధర్మజుడిచ్చిన సమాధానమేమి? **[2]**

(iv) పై పద్యాన్ని రచించిన కవి ఎవరు? కవిత్రయంలో ఎన్నవ వారు? ఏ శతాబ్ది వారు? ఈయన కున్న బిరుదులేవి? ఇతని రచన లేవి? **[5]**

**Question 8**

'గబ్బిలం' అను కావ్యాన్ని రచించిన వారెవరు? అందులో పంచముని దయనీయ స్థితిని పరమేశ్వరునికి ఏ విధంగా విన్నవించుకొన్నారు? అతను రచించిన ఖండ కావ్యాలు ఏవి? **[10]**

**Question 9**

'చాటువులు' అను దానిని నిర్వచింపుము. మామిడి పండు గురించి కవి అన్యాపదేశంగా చెప్పిన పద్య భావమును వ్రాయుము. కాకి ఎన్నటికీ కోకిల కానేరదని కవి ఎలా చెప్పాడు? **[10]**

## VARASATHVAM

## వారసత్వం (నవల)

**Question 10**

"అక్కడా, ఇక్కడా ఉద్యోగం చెయ్యడం నీకేం గతి పట్టింది? నాలో నీ కెందుకు నమ్మకం లేకుండా పోయిందో నా కర్థం కావడం లేదు. ఇంత మందినీ పోషించగలవాణ్ణి నిన్ను పోషించలేక పోయినానా?"

(i) పై మాటలు ఎవరు ఎవరితో అంటున్నారు? అతని తండ్రి పేరు ఏమిటి? **[1]**

(ii) రామదాసు అసలు స్వరూపాన్ని ఎవరు ఎలా తెలుసు కొన్నారు? **[2]**

(iii) రామదాసు తండ్రిని ఆకర్షించడానికి గల కారణాలేమిటి? **[2]**

(iv) "నేను బిజినెస్‌కు పనికి రాను" అన్న శాస్త్రితో రామదాసు ఏమన్నాడు? **[5]**

**Question 11**

'భాను' మరియు దుర్గాంబల స్వభావాలను వర్ణించి వారిద్దరి మధ్య గల ముఖ్య భేదాలను తెలుపుము. **[10]**

**Question 12**

సుదర్శనం భాను జీవితాన్ని ఎట్లు ప్రభావితం చేసారో వివరించుము **[10]**

## DHARMA VIJAYAMU

## ధర్మ విజయము (నాటకము)

**Question 13**

"గంధర్వాధిపా! నేను యజ్ఞదీక్షితుడనై యున్న సమయమున దివ్య పురుషులు తా మరుదెంచుట నా భాగ్య విశేషము. దౌమ్యుల వారి నిర్దేశానుసారము నా యాతిధ్యము నంగీకరించి నన్ను గృతార్థునిజేయ వేడెద"

(i) ఈ నాటకంలో ఎన్ని అంకములు గలవు? ధర్మరాజు ఏఏ పేర్లతో పిలువ బడెను ? **[1]**

(ii) పై మాటలు ఎవరు ఎవరితో ఏ సందర్భములో అన్నారు? **[2]**

(iii) ద్రౌపది పరోక్షముగా ధర్మజుని ఏ విధముగా నిందించింది? **[2]**

(iv) "ధర్మరాజు అజాత శత్రువు (పుట్టని శత్రువు కలవాడు)" విశ్లేషించుము. **[5]**

**Question 14**

గంధర్వపతి చిత్రసేనునకు దుర్యోధన సార్వభౌమునికి మధ్య యుద్ధం ఎందుకు ఎలా జరిగింది ? తరువాత జరిగిన పరిణామాలేమిటి? **[10]**

**Question 15**

భానుమతి తన భర్తను రక్షించుకొనుటకు ద్రౌపదిని ఆశ్రయించిన విధమును సవివరముగా తెలుపుము. **[10]**